# తోడు విలువ

కథ

మళ్లీ ఇల్లు కోసం వెతుకులాట మొదలయింది. ఈ ఇంటికోసం అంత చిరాకు మరొ కటిలేదు. మరి అలాంటప్పుడు వున్న ఇంట్లోనే వుండవచ్చుకదా అని అనుకోవచ్చు. కానీ అది కుదిరేటట్లు లేదు. జీవితంలో ఇప్పటిదాకా అద్దె ఇంటి కోసం వెతుకుతూనే ఉన్నా.

గవర్నమెంటు డిఏ పెంచింది. జీతంలో పాతిక రూపాయలు పెరిగాయి. పోనీలే ఎంతో కొంత పెరిగింది అను కున్నా ఆ నెలాఖరుకే ఇంటి ఓనరుగారు ''ఈ నెల నుండి అద్దె పాతిక రూపాయలు పెంచాలండీ'' అన్నారు.

నేను నివ్వెరపోయాను.

నీళ్ళుగారిపోయా. చేయగలిగింది ఏముంది?

మా ఇంద్ర భవనంలో మార్పులు ఏమన్నా చేశారా? లేదు ఐదు పోర్షన్లకు ఒకే బాత్రూమ్. అలాగే వుంది. రెండు కామన్ టాయిలెట్సు. అంతే ఉన్నాయి. మా మూడు గదులు అంతే ఉన్నాయి. అవి పేరుకే మూడు గదులు. చిన్న వంట ఇల్లు. రెండు మంచాలు పట్టే బెడ్‌రూమ్. నాలుగు కుర్చీలు వేసే డ్రాయింగ్ రూమ్.

చిన్న వంట గది. ఒక్కటే అలమర. అయినా మా ఆవిడ పొదుపరి. సామాను కూడా పొదుపుగానే వాడుతుంది. అందుకే ఇబ్బంది అనిపించలా! బెడ్‌రూమ్‌లో మంచాలు వేస్తే మిగిలిన సామాన్లు పట్టవు. అందుకని మంచాలు పూడ గొట్టి పక్కన పెట్టేశా. హాయిగా వుంది.

ముందు గదిలో నాలుగు కుర్చీలు వేస్తే అమ్మ పడుకోవ డానికి చోటుండదు. అందుకని నాలుగు గాడ్రేజి కుర్చీలు కొన్నా ఎవరన్నావస్తే కూర్చుంటానికి.

పిల్లలు ముగ్గురూ కింద కూర్చునే చదువుకుంటారు. మాకు ఆ గది పిల్లల స్టడీరూమ్, డ్రాయింగ్‌రూమ్, కమ్ బెడ్‌రూమ్‌గా మల్టీపర్పస్‌గా వుంది. పిల్లలు క్రింద పడు కున్నా ఇబ్బంది లేదుగానీ అమ్మే క్రింద పడుకోలేకపోతోంది.

గోడలకు సున్నం వేసి ఓ పదేళ్లు అవచ్చు. అయినా అది మాకు ఇంద్రభవనంలాగే వుండేది. ఆ ఇంటికి వెయ్యి రూపాయలు అద్దె. అంతకంటే ఎక్కువ అద్దె పెట్టాలంటే మరో ఖర్చు తగ్గించాలి. పెరిగే ఖర్చేగానీ తగ్గే ఖర్చు వుండే దికాదు.

మరో ముఖ్య విషయం మా ఇంటి గుట్టు రచ్చకెక్కే అవ కాశం కూడా లేదు. ఎందుకంటే ఏ గదికీ కిటికీ అంటూ లేదు.

అందుకే మాకు ఆ ఇల్లు స్వర్గంలా అనిపించేది. పిల్లలు పెరుగుతున్నారు. ఖర్చులు పెరుగుతున్నాయి. కానీ ప్రపోర్ష నేటుగా ఆదాయం పెరగడంలేదు.

అలా ఇళ్ళు వెతుకుతూనే ఉన్నా. ఇల్లు తరువాత ఇల్లు. అద్దె పెరిగినప్పుడల్లా సౌకర్యాల గురించి ఆలోచించక అద్దె రేటే ఆలోచించా.

ఇపుడు మళ్లీ ఇల్లు వెతకాలి.

పిల్లలు పెద్దవాళ్ళయ్యారు. ఉద్యోగాలు చేసుకుంటూ స్థిరపడ్డారు. ఇబ్బందులు మావయినా పిల్లలకు మంచి ఉద్యోగాలు వచ్చాయి. అదొక తృప్తి.

రిటైరయిన తరువాత కూడా ఇల్లు వెతకడం అంటే ఏమిటో అసంతృప్తిగా వుంది.

సొంత ఇంట్లో వుండాలన్న పాతికేళ్ల కోరిక ఇప్పుడు బలీయమవుతోంది. రిటైర్మెంట్ డబ్బులు చూసేస రికి అది మరీ ఎక్కువయింది.

ఎన్నాళ్ల కోరికో తీరింది.

చిన్న ఇల్లయినా అన్ని సౌకర్యాలూ సమకూర్చుకు న్నాము. ఇప్పుడు మాకు ప్రత్యేకంగా బాత్రూమ్ వుంది. సెప్టిక్ టాయ్‌లెట్ ఉంది. కొనుక్కుంటే వంటింట్లో డైనింగ్ టేబుల్ కూడా వేసుకోవచ్చు. బెడ్‌రూమ్‌లో మంచాలు పడ తాయి. అలమారలున్నాయి. డ్రాయింగ్ రూమ్‌లో నాలుగు కుర్చీలు వేసినా మంచం పడుతోంది. కానీ అమ్మే లేదు. ఇంటి ముందు నాలుగు మొక్కలు కూడా వేసుకున్నాము. పచ్చగా కన్నులకింపుగా ఉంది. ధారాళంగా గాలి.

మాకు మా ఇల్లు స్వర్గంలానే వుంది. పెన్షన్‌తో జీవితాన్ని క్లుప్తంగా, సుఖంగా గడుపుతున్నాం.

★★★

ఆ రోజు చిన్నాడి నుండి ఉత్తరం వచ్చింది.

అమ్మా, నాన్నగారికి నమస్కారములు.

మీ కోడలు చంటి పిల్లాడితో ఇబ్బంది పడుతోంది. తనకు కూడా ఆరోగ్యం బాగుండలేదు. పెద్దవాళ్ళు మీరుంటే బావుంటుందని వుంది. తప్పక రాగలరు.

ఇట్లు

ప్రేమతో రాంబాబు

ఆ ఉత్తరం చూడగానే జానకి కంగారుపడింది.

''ఏమండీ! కోడలుకు ఎలా వుందో వంట్లో? వెళదా మండీ'' అంటూ ప్రయాణం చేయించింది.

ఇంటికి తాళం పెట్టి బయలుదేరాం.

చంటి పిల్లాడు కనుక కాస్త నలతగానే ఉందిగానీ ఆరో గ్యంగానే ఉంది కోడలు.

అత్తగారి సాయం ఆ కోడలికి హాయిగా వుంది. వంట పని, ఇంటి పని చేస్తుంటే ఇబ్బంది అనిపించలా. మనవడి పోషణభారం కూడా వహించింది. టీవీ చూడ్డం, పత్రికలు చదవడం, రుచికరమైన భోజనంతో కోడలు కులాసాగానే వుందిగానీ జానకి మాత్రం పని భారంతో అలసిపోయింది. అందుకే నెలరోజులకే బలవంతంగా ప్రయాణం పెట్టిం చాను.

★★★

ఇంటికి వచ్చేసరికి పెద్దాడి దగ్గర నుండి ఉత్తరం వచ్చి వుంది.

నాన్నగారికి, అమ్మకు నమస్కారములు.

మీ కోడలు ఉద్యోగంతో పిల్లలకు ఇబ్బందిగా వుంది. పెద్దవాళ్ళుగా మీరూ, అమ్మ ఇంట్లో వుంటే బాగుం టుందని వుంది. తప్పక వస్తారని ఆశిస్తా.

ఇట్లు సోంబాబు

ఏమనాలో తోచని స్థితి. వెళ్ళక తప్పని పరిస్థితి. పెద్దాడి దగ్గరా నెలరోజులు ఉన్నాము. అక్కడా ఇదే స్థితి. జానకికి మాత్రం విశ్రాంతి కనబడడంలా.

ఇంతలో పిల్లలకు పదిరోజులు సెలవులిచ్చారు. ఇల్లు ఎలా వుందో? తాళం పెట్టి వచ్చాం అని ఇంటికి బయలు దేరాం.

తీరా ఇంటికి వచ్చేసరికి అమ్మాయి దగ్గర నుండి ఉత్తరం.

అమ్మకు, నాన్నగారికి నమస్కారములు.

నాకు మూడోనెల. డాక్టర్లు కదలవద్దన్నారు. కంప్లీట్ బెడ్ రెస్ట్ కావాలన్నారు. కాబట్టి అమ్మను పంపించగలరు.


ఇట్లు

మీ సుజాత

కూతురు నెల తప్పిందన్న ఆనందంకన్నా ఉత్తరమే బాధ కలిగించింది. కొడుకులు అమ్మనూ, నాన్ననూ రమ్మ న్నారు. కానీ కూతురు అమ్మను మాత్రం పంపించమంది. అంటే తన సంగతి పట్టలేదన్నమాట. ఇబ్బంది మాట అలా వుంచి ఈ వయసులో ఇద్దరూ చెరోచోట. ఆ ఆలోచన బాధ కలిగించింది. అందుకే లెటరు వ్రాసాను రెస్టు కోసం తననే ఇక్కడికి రమ్మనమని.

ఆ ఉత్తరం వాళ్లకి బాధ కలిగించింది. వెంటనే మరో

అత్తగారి సాయం ఆ కోడలికి హాయిగా వుంది. వంట పని, ఇంటి పని చేస్తుంటే ఇబ్బంది అని పించలా. మనవడి పోషణభారం కూడా వహించింది. టీవీ చూడ్డం, పత్రికలు చదవడం, రుచిక రమైన భోజనంతో కోడలు కులాసాగానే వుందిగానీ జానకి మాత్రం పని భారంతో అలసిపో యింది. అందుకే నెలరోజులకే బలవంతంగా ప్రయాణం పెట్టించాను.



ఉత్తరం వచ్చింది.

నాన్నా! ఆయనకు హోటలు భోజనం సరిపడదు. వంట చేసుకోవడం వచ్చుగానీ బద్ధకం ఎక్కువ. అదీగాక నేను లేకపోతే ఆయన వుండలేరు. నీకు ఇబ్బంది అనుకుంటే నీవు కూడా అమ్మతోపాటు వచ్చేయి. తప్పక అమ్మను పంపించు. ఎదురు చూస్తుంటాను.

ఇట్లు

సుజాత

ఆ ఉత్తరం చదివాక బాధపడినా బాధ్యత కనుక జానకినే పంపడానికి నిర్ణయించుకున్నాను.

నా ఒంటరి గమనంలో ఏదో లోటుగా వున్నా సొంత ఇల్లు కొంత ఊరట కలిగిస్తోంది.

గులాబీల పరిమళాలు సున్నితంగా తాకినప్పుడు మా దాంపత్యంలోని పరిమళాలు గుబాళించి మనసును పులకింపజేసేవి.

జానకి లేకుండా ఉండడం కష్టమనిపించింది. రోజొక సంవత్సరంలా వుంది. ఇంకా ఎన్ని నెలలు రెస్టు? పురిటికైనా ఇక్కడికి పంపిస్తే భారమయినా బాధ్యత కనుక నెరవేరుస్తారు. జానకి తనకు దూరం కాదు.

నా తలపులు ఇలా సాగుతూనే ఉన్నాయి. మా బుల్లి తోటలో కూర్చున్న నాకు సంజ చీకట్లు ముసిరిన సంగతి కూడా గుర్తుకు రాలేదు.

★★★

అమ్మ సుజాత దగ్గర వుందని తెలిసి ఏ కొడుకూ నన్ను రమ్మని పిలవలేదు.

ఏదో వెలితి మనసులో గూడు కట్టుకుంటోంది.

మరో రెండు నెలలు గడిచాయి. సుజాత దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది.

నాన్నా!

వైద్య సదుపాయాలు మన ఊళ్లో కంటే ఇక్కడే ఎక్కువ ఉన్నాయని మీ అల్లుడుగారు పురిటికి అక్కడకు పంపను అంటున్నారు. అమ్మనే వుండి పురుడు పోయమంటున్నారు. కనుక అమ్మను ఇక్కడే వుంచుకుంటా. నా ఆరోగ్యం బాగుంది.

ప్రేమతో

మీ సుజాత


ఆ లెటరు వున్న కవరులోనే జానకి ఉత్తరం కూడా మడిచిపెట్టి వుంది.

శ్రీవారికి జానకి నమస్కరించి వ్రాయునది. మీ ఆరోగ్యం ఎలా వుంది? ఏమి తింటున్నారో? ఎలా వుంటున్నారో అన్న దిగులే నన్ను వెంటాడుతోంది. మనిషిని ఇక్కడ ఉన్నా మనసు మీ దగ్గరే వుంది. ఈ వయసులో మనకు ఎడబాటేమిటి? పిల్లలు బొత్తిగా వాళ్ల స్వార్థమే చూసుకుంటున్నారు గానీ అమ్మానాన్నల గురించి ఆలోచన వున్నట్లు కనబడడం లేదు. పురిటికి మనింటికి పంపితే మనం చేతనయింది చేసిపెట్టి పురుడుపోసి పంపేవాళ్లం. అది కాదన్నారు. పోనీ చాకిరీకి నన్ను రమ్మన్నారు. మీరు పంపించారు. అంతటితో ఆగేటట్లు లేదు. ఈ పురిటి ఖర్చు మనమీద రుద్దాలని కూతురు, అల్లుడు చూస్తున్నారని నాకనిపిస్తోంది. మొన్న మాటల్లో

**దావులూరి జయలక్ష్మి**

# ఆదాయం తక్కువైనా ఆనందంగా జీవించవచ్చు

జీవనవ్యయం పెరిగిపోతున్న సమయంలో తక్కువ జీతం పొందేవారు ఆనందంగా జీవించడం అసాధ్యం అనుకుంటారు. కానీ కొంచెం ప్రయత్నిస్తే, ఆలోచనా విధానం మార్చుకుంటే అదేమంత కష్టమేం కాదు.



★ అప్పుడప్పుడయినా స్నేహితులు, బంధువుల ఇళ్ళకు వెళ్లి వారితో కొంచెంసేపు కబుర్లు చెప్పుకోవచ్చు. (ఊరిలో వున్నవారింటికే సుమా!)

★ ఆకలిగా వున్నవారిని ఒక్కరినైనా పిలిచి భోజనం పెడితే ఆ ఆనందం వెలకట్టలేనిదే.

★ పుస్తకాలలో వచ్చే కొత్త రకాల పదార్థాలను తయారుచేసి ఇంట్లో వారికి కొత్త రుచులు చూపవచ్చు.

★ ఇంటిని సర్దుకుని పూర్తిగా రూపురేఖలు మార్చేయవచ్చు.

★ రోజుకన్నా భిన్నంగా మిమ్మల్ని మీరు అందంగా మలచుకోవచ్చు.

★ మంచి పుస్తకాలు లైబ్రరీల నుంచి తెచ్చుకుని చదవడంవల్ల విజ్ఞానం, ఆనందం రెండూ మీ సొంతమవుతుంది.

★ కొత్త సినిమా, లేక సంగీతానికి సంబంధించిన క్యాసెట్స్ వింటూ ఆనందించవచ్చు.

★ ఇంట్లోవారి అభిరుచుల అనుసారం పదార్థాలు తయారుచేసి వడ్డించండి.

★ దగ్గరలో వున్న దేవాలయాన్ని దర్శించండి.

★ స్నేహితులకు ఉత్తరాలు రాయడమో, ఫోన్స్ చేయడమో చేయవచ్చు.

★ అనాథాశ్రమాలకో, వృద్ధ శరణాలయాలకో వెళ్లి కొంతసేపు వారితో ఆనందంగా గడపవచ్చు.

ఇలా ఆలోచిస్తూ పోతే ఆదాయం తక్కువైనా ఆనందంగానే జీవించవచ్చు. ఎందుకంటే ఆనందం అనేది డబ్బు మీదకాక మన ఆలోచనా ధోరణిమీదనే ఆధారపడి వుంటుంది.

-కామాక్షి

సుజాత 'అమ్మా! మొదటి పురుడు పుట్టింటివాళ్ళు పోయాలంటారుగదా. అలా చేయకపోతే మా అత్తగారింట్లో నాకు చిన్నతనం. మీకు అవమానం అవుతుందమ్మా' అంది. నేనేమీ మాట్లాడలేదు. ఇక్కడ ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో పురుడు పోయడమంటే మనవల్ల అవుతుందా? పది, పదిహేనువేలు చేత పట్టుకోవాలి. అంత స్థోమత మనకెక్కడిది? నాన్నకొచ్చే పెన్షనెంత? నాన్న ఈ బరువు మోయగలరా? అన్న ఆలోచన దానికిలేదు. ఏమిటో ఎవరి స్వార్థం వారిదిగా వుంది. ఎప్పుడు ఇక్కడ నుండి వస్తానా అని ఎదురు చూస్తున్నాను.

ఇట్లు
మీ జానకి


ఆ ఉత్తరం చదివి నిట్టూర్చాను. నిజమే! ఆడపిల్లకు పురుడు పోయడం మా బాధ్యతే. కానీ పదిహేనువేలు ఎక్కడ నుండి తేను? ఎవరు అప్పిస్తారు? ఇచ్చినా ఎలా తీర్చాలి? నాకొచ్చే పదిహేనువందల పెన్షన్‌తో బాకీ తీర్చే దారి కనిపించ లేదు.

ఇంక అమ్మడానికి మిగిలింది ఇల్లు మాత్రమే. ఆ ఇల్లు అమ్మితే పురిటికి పదివేలు, బారసాలకు పదివేలు అంటారు. ఆ తరువాత మా గతి?

ఇక్కడే ఇలా వుంటే రేపు నేను లేకపోతే జానకి గతి ఏమిటి? ఏం చేయాలో తోచని స్థితిలో నాలుగురోజులు గడిచిపోయాయి. చివరకు నిర్ణయించుకున్నా. రేపటి సంగతి రేపు. ఈ రోజు అవసరం గడవాలి. ఇల్లు అమ్మడానికే నిర్ణయించి ఆ సంగతే జానకికి ఉత్తరం వ్రాసాను.

★★★

మూడోనాడు అలా మా చిన్ని తోటలో కూర్చుని రేడియో వింటున్నా మనసు మాత్రం దిగులుగానే వుంది. ఈ ఇంటితో మాకున్న రుణానుబంధం తీరిపోతోందంటే




దిగులుగా వుంది. ముచ్చట పడినన్నాళ్ళు పట్టలేదు అమ్మడానికి.

అంతలో గేటు చప్పుడయింది. తిరిగి చూశా. జానకి. నా ఆశ్చర్యానికి అంతులేదు.

''జానకీ నువ్వా? అదేమిటి? ఇలా వచ్చేశావ్'' అన్నాను.

''అవునండీ. మీ ఉత్తరం చూశాక వుండలేకపోయా. నా అవసరం అక్కడ కన్నా ఇక్కడే ఎక్కువ'' అంది లోపలికి వస్తూ.

''అమ్మాయి పురుడు...'' మధ్యలోనే మాట తుంచేసింది.

''వాళ్ళు పోసుకుంటారులెండి'' అంది.

''మనకున్నంతలో బాగానే ఖర్చుపెట్టి మంచి సంబంధమే తెచ్చి పెళ్ళి చేశాం. అడిగినవన్నీ కాదనకుండా ఇచ్చాం. ఇప్పుడు మన సంగతి ఎవరు ఆలోచిస్తున్నారండీ? మన అమ్మాయే ఆలోచించడంలేదు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేసుకుంటున్నారు. పురిటి ఖర్చు పెట్టుకోలేని స్థితిలోలేరు. అవసరమనిపిస్తే ఓ మనిషిని కూడా వాళ్ళు భరించగలరు. నేను అక్కడ వుండి చాకిరీ చేయాలి. ఖర్చు మీరు భరించాలి. మీ గురించి ఆలోచించే మనసు కూడా దానికి లేదు. ఇదెక్కడి న్యాయమండీ? పుట్టింటివారు పురుడుపోసే సాంప్రదాయం వుండచ్చు. కానీ మోయలేని బరువు బలవంతంగా నెత్తిన రుద్దాలని చూస్తే భరించే శక్తి మనకుండద్దు. నిష్ఠూరమైనా పక్కకు తప్పుకోవడమే మేలనిపించింది.''

''అమ్మాయి బాధపడుతుందేమో? అల్లుడికి కోపం వస్తుందేమో?''

''కోపం వస్తే రానీయండి. బాధపడితే పడనీయండి. మనం బాధపడతామన్న ఆలోచనలేని పిల్లలను పట్టుకుని వేలాడడం మన తెలివితక్కువ. ఎప్పుడు వారి అవసరం తీర్చలేకపోయినా జరిగేది ఇదే. మీ రెక్కల కష్టాన్ని ధారపోసి మన జీవితమంతా కలలు కని కట్టుకున్న ఈ ఇల్లు అమ్మడం నాకు ఇష్టంలేదు. మన ఇల్లు చిన్నదే కావచ్చు. అయినా అది మనకు ఇంద్రభవనం. స్వేచ్ఛా విహంగాల్లా మనం ఇక్కడ వుండగలిగినట్టు మరెక్కడా ఉండలేమని అర్థమయింది. మీకు నేను, నాకు మీరు. మన జీవితాలు ఇక్కడే ఇలాగే గడిచిపోనీయండి'' అంది. ఆమె కంఠం రుద్ధమయింది.

ఆమె నిర్ణయం సబబయినదే అనిపించింది నాకు. మనసు నిశ్చింతగా వుంది.

★★★

కొసరి కొసరి వడ్డించే జానకిని చూస్తే నా కళ్ళు చెమర్చాయి. యవ్వనంలోకన్నా తోడు విలువ వార్ధక్యంలోనే ఎక్కువని తెలుసుకున్న నేను ఆర్తిగా జానకిని చూస్తూ వుండిపోయాను.

★